


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

OCTOBER 22 - 28, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 89 | పేజీలు : 8



# న్యూ లుక్..అదరహో..!

**ఆకర్షణీయంగా ఏయూ పరిపాలన భవనం**

**వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మార్గనిర్దేశంలో**

**శరవేగంగా వర్సిటీ చారిత్రక భవనాల ఆధునీకరణ**

**కొత్తరూపు సంతరించుకుంటున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం**

**శతాబ్ది ఉత్సవాల నాటికి మరిన్ని మార్పులు దిశగా అడుగులు**

వివరాలు 3లో

# నాక్ పర్యటనకు రంగం సిద్ధం

వివరాలు 2లో

**నవంబర్ 4, 5, 6 తేదీల్లో పర్యటించనున్న బృందం**

**ఉత్తమ ర్యాంకు సాధన దిశగా వర్సిటీ యంత్రాంతం ఏర్పాట్లు**

**కళాశాలల వారీగా వీసీ విస్తృత రివ్యూ సమావేశాలు**

## సర్వ సన్నద్ధంగా ఉండాలి



ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి
వైస్ ఛాన్సులర్

నాక్ బృంద పర్యటన నేపథ్యంలో వర్సిటీలోని అన్ని విభాగాలు సర్వసన్నద్ధంగా ఉండాలి. నవంబర్ 4 నుంచి 6 తేదీల మధ్యబృంద సభ్యులు వర్సిటీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీ ఇంటర్నల్ నాక్ కమిటీ సూచనలకు అనుగుణంగా అన్ని విభాగా లు అకడమిక్ రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలి. వర్సిటీకి తలమానికంగా నిలిచే అంశాలతో పాటు విభాగాల ఎక్స్‌లెన్స్‌ను ప్రతిభంభించే అంశాలను నాక్ ముందుంచాలి. ఇందుకు అనుగుణంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్స్‌ను సైతం సిద్దంగా ఉంచుకోవాలి. ప్రధానం గా బృందం పర్యటించే సెంటర్స్ ఉత్తమ ప్రజంటేషన్ ఇవ్వాలి. షెడ్యూల్ ప్రకారం మూడు రోజుల పర్యటనల వివరాలను తెలియజేయడం జరుగుతుంది. ఉత్తమ ర్యాంకు సాధించుకోవడం ద్వారా 2023 నుంచి 2029 వరకు వర్సిటీకి బంగారు భవిష్యత్ లభిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని వర్సిటీ వర్గాలు సమిష్టిగా పనిచేయాలి.

## రిజిస్ట్రార్‌ని అభినందించిన కేఎల్ వర్సిటీ ఉపకులపతి



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కు కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్థసారధి వర్మ అభినందనలు తెలియజేశారు. ఇటీవల ఆయన ఏయూను సందర్శించారు. ఈ నేపథ్యంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌తో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఇందులో భాగంగా నూతనంగా నియమితులైన రిజిస్ట్రార్‌ను అభినందించారు. అనంతరం వీసీ, రిజిస్ట్రార్‌లు ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను ఆయనకు వివరించారు.



## ఉప రాష్ట్రపతిని కలిసి వీసీ

ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి భారత ఉప రాష్ట్రపతి జగదీప్ దినకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఉప రాష్ట్రపతి విశాఖ నగరానికి విచ్చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏఎంసీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెషన్ హాల్‌లో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ని వీసీ కలిసి ప్లాంట్‌ను అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ఏయూలో నార్త్ కోస్టల్ డిస్టిక్స్ యోగ పోటీలు

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా విభాగం, జిల్లా యోగ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నార్త్ కోస్టల్ జిల్లా యోగాసన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆయా జిల్లాల యోగ విద్యార్థుల నుంచి విశేషమైన స్పందన లభించింది. కోస్తా జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొని యోగాసనాలలో వివిధ కేటగిరిల్లో పోటీ పడ్డారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీచ్‌రోడ్డులోని ఏయూ యోగ విలేజ్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఏయూ యోగ విలేజ్ డైరెక్టర్ ఆచార్య భానుకుమార్, ఇన్‌కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ శంకర్ పాండిలు ప్రారంభించారు. ఈ పోటీలకు 11 జిల్లాల నుంచి 500 మంది హాజరయ్యారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయా పోటీల విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం జనరల్ సెక్రటరీ సీహెచ్ వెంకటరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాక్ పర్యటనకు రంగం సిద్ధం..!



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** దేశంలోని ఉత్తమ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆంధ్ర విశ్వవిద్యాలయం మరోసారి నాక్ గుర్తింపుకు సన్నద్ధమైంది. గతంలో జాతీయస్థాయిలో ఉత్తమ నాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) ర్యాంకింగ్ సాధించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం మరోసారి ఆ ఒరవడి ని కొనసాగించాలని కృత నిశ్చయంతో ఉంది. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి సారథ్యంలోని వర్సిటీ యంత్రాంగం ఈ మేరకు పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా వర్సిటీ లో ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. నాక్ కమిటీ ఇచ్చే ర్యాంక్ జాతీయస్థాయిలో వర్సిటీ లకు అత్యుత్తమ కొలమానంగా నిలుస్తోంది. దీంతో కమిటీ ముందు అత్యుత్తమ ప్రదర్శన చేయాలని, తద్వారా జాతీయస్థాయిలో మంచి ర్యాంకింగ్ సాధించాలనే ఆకాంక్షతో వర్సిటీ యంత్రాంగం ముందుకు సాగుతోంది. గతంలో ఏ కేటగిరి ర్యాంక్ సాధించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ సారి ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తుంది. వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డికి వర్సిటీ రిజిస్ట్రార్ గా, రెక్టార్ గా, వైస్ ఛాన్సులర్ గా మూడు హోదాల్లోనూ సేవలందించిన అనుభవం ఉండడంతో అది ఉత్తమ నాక్ ర్యాంకింగ్ సాధనకు ఉపకరిస్తుందని వర్సిటీ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్లు వర్సిటీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తున్నారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వర్సిటీలోని కళాశాలల వారీగా సన్నాహక సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఆచార్యులను, విభాగాలుపతులను నాక్ కమిటీ ప్రదర్శనకు అనుగుణంగా సన్నద్ధం చేస్తున్నారు. ప్రదర్శనలో పాటించాల్సిన మెలకువలు, విభాగాల వారీగా హైలెట్ చేయాల్సిన అంశాలను వివరించి అప్రమత్తం చేస్తున్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ కమిటీ సందర్శించే పలు అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రతిష్టాత్మక విభాగాలు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, సన్నద్ధతను నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ ర్యాంకింగ్ సాధనే లక్ష్యంగా యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారు.








## మూడు రోజుల పర్యటన

నాక్ కమిటీ పర్యటనను దృష్టిలో ఉంచుకొని వారు ప్రామాణికంగా భావించే అన్ని అంశాల్లోనూ మెరుగైన ఫలితాలను సాధించే దిశ గా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉన్నతాధికార యంత్రాంగం గత కొన్ని నెలలుగా కసరత్తు చేస్తోంది. అయితే గత నాలుగేళ్లలో అంచనాలను మించి వర్సిటీ ప్రగతి సాధించడంతో ఈ ఏడాది ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ సాధిస్తుందని వర్సిటీ వర్గాలు భావిస్తున్నాయి. నవంబర్ 3న ఈ కమిటీ ఏయూకు చేరుకుంటుంది. 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పలు భాగాలను సందర్శిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ కమిటీ సుమారు ఏడు అంశాలపై నిశితంగా అధ్యయనం చేసి ఏయూకు దేశవ్యాప్త ర్యాంక్ ప్రకటించనుంది. గతంలో ఏ కేటగిరి ర్యాంక్ సాధించిన వర్సిటీ ఈ ఏడాది మాత్రం ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తుంది. ఎందుకు అనుగుణంగా ఇప్పటికే వర్సిటీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. ఈ ఏడాది ప్రకటించే ర్యాంక్ ఆధారంగా పేరు ప్రతిష్ఠలు, ప్రపంచ వ్యాప్త గుర్తింపు వర్సిటీకి కీలకం కానున్నాయి. పూర్వ విద్యార్థుల సంఘం సైతం ఈ ర్యాంకింగ్ సాధనలో కీలక పాత్ర పోషించనుంది. కమిటీ ప్రధానంగా ఏడు అంశాలపై దృష్టి సాధించనుండగా ఐదు అంశాలల్లో నైనా పూర్తిస్థాయి మార్కులను సాధించాలనే కృతనిత్యాయంతో యంత్రాంగం ఉంది. మిగిలిన రెండు అంశాల్లో కూడా మార్కులు శాతం తగ్గకుండా అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. విశాలమైన వర్సిటీ భూములను రక్షించడంతో పాటు అత్యుత్తమ మైదానాలుగా తీర్చిదిద్దారు. తదుపరి విద్యార్థులకు అవసరమైన అత్యుత్తమ పరిశోధన ల్యాబ్ లు , విశాలమైన తరగతి, వసతి గదులు ఏర్పాటు చేశారు. వీటితో పాటు అనేక భవన సముదాయాలు నిర్మించారు. ప్రతి విద్యార్థికి డిగ్రీ తీసుకున్న వెంటనే ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేశారు. మరో వైపు అదనపు కోర్సులు నిర్వహణకు బాటలు వేస్తున్నారు. గత నాలుగేళ్లలో వర్సిటీ లో జరిగిన విప్లవాత్మక అభివృద్ధి మెరుగైన ర్యాంకింగ్ సాధనకు సహకరిస్తుందని అధికార యంత్రాంగం భావిస్తోంది. చాలా తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఆహాబ్ తో పాటు ఇన్నోవేషన్ ఇంకుబేషన్‌లలో పురోగతి, విద్యార్థుల్లో పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసిన 20 కు పైగా ఇండస్ట్రియల్ చైర్స్, అన్ని కళాశాలలు పరిధిలో ప్లేస్మెంట్ సెల్స్, తద్వారా పెద్ద ఎత్తున విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, ఫార్మా రంగ పరిశోధనలు గాను అభివృద్ధి చేసిన ఎలిమెంట్స్ లేబొరేటరీ, ప్రతిష్టాత్మక వి ఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీ డిజిటలైజేషన్ వంటి అంశాలు మెరుగైన నాక్ ర్యాంకింగ్ కు బాటలు వేస్తాయని వర్సిటీ అధికార యంత్రాంగం ఆశిస్తోంది. మెరుగైన ర్యాంకింగ్ సాధించడం ద్వారా ఏయూ ఆర్థికంగా మరింత పురోగతి సాధించేందుకు అవకాశం ఉంది. జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రాజెక్టులు వర్సిటీకి రావడంతో పాటు అంతర్జాతీయ అవకాశాలు మెరుగవుతాయి. దీంతో పాటు డిపార్ట్మెంట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, యు జి సి ద్వారా అందించే సహకారాల్లో మెరుగైన భాగం అందుపుచ్చుకోనేందుకు ఈ ర్యాంకింగ్ తోడ్పడనుంది. ఈ నేపథ్యంలో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు వర్సిటీ యంత్రాంగం అన్ని విధాల శ్రమిస్తోంది.

శతాబ్ది ఉత్సవాలకు చెరువవుతున్న వేళ ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన రూపును సంతరించుకుంటోంది. తొమ్మిది దశాబ్దాలుగా వర్సిటీ పాలనలో ప్రత్యేక బంధాన్ని పెనవేసుకున్న పలు చారిత్రాత్మక భవనాలు సైతం నూతన సొబగులు అద్దుకుంటున్నాయి. వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి మార్గనిర్ధేశంలో వర్సిటీ ఖ్యాతిని పెంచే దిశగా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కార్పోరేట్‌కు దీటైన లుక్‌తో ఏయూను తీర్చిదిద్దాలనే వీసీ ఆకాంక్షకు అనుగుణంగా శరవేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఒక పక్క ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపుదిశగా అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తూనే మరో పక్క వర్సిటీకి కొత్త లుక్ అందించే దిశగా యంత్రాంగం ముందుకు సాగుతొంది. ఇందులో భాగంగానే వర్సిటీలోని చారిత్రాత్మక పరిపాలన భవనాన్ని అదరగొట్టే లుక్‌తో తీర్చిదిద్దుతారు. ఇదే తరహాలో వర్సిటీ వందేళ్ల పండగ నాటికి మరిన్ని భవనాల ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఆయా భవనాల చారిత్రక ప్రాధాన్యతకు ఎలాంటి నష్టం కలగకుండా నేటి ఆధునిక సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్ది వర్సిటీకి కొత్త లుక్ అందించనున్నారు.



# న్యూ లుక్..అదరహో..!





## సర్వాంగ సుందరంగా

ఆధునీకరణ పనుల్లో భాగంగా వర్సిటీ పరిపాలన భవనాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం యంత్రాంగం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇందు కోసం పత్ర్యేక చర్యలు తీసుకుంది. వర్సిటీ పరిపాలన భవనానికి వందేళ్లుకు పైగా చరిత్ర ఉంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రారంభానికి ముందు నుంచే ఈ భవనం బ్రిటిష్ వారికి పాలన పరమైన సేవలు అందించినట్లు పలువురు పూర్వ ఆచార్యులు వెల్లడిస్తున్నారు. 1926లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆవిర్భవించినప్పటి నుంచి వర్సిటీకి సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంగా సేవలందిస్తోంది. అయితే ఇంతటి సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ పరిపాలన భవనాన్ని ప్రస్తుత కార్పోరేట్ యుగానికి అనుగుణంగా ఆధునీకరించేందుకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సంకల్పించారు. భవనం సహజత్వానికి ఎలాంటి నష్టం కలగకుండా ఆధునీకరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా వీసీ, రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయంతో కూడిని ఈ భవనం ఆధునికతను అందిపుచ్చుకుంది. భవన ఆధునీకరణలో భాగంగా ఆధునాతన విండో డూమ్ సెటప్‌తో కూడిన ఎలివేషన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాత విండోస్ స్థానంలో పూర్తిస్థాయిలో కొత్తవాటిని అమర్చారు. పైపులైన్, ఎలక్ట్రికల్, ఏపీ వర్కు ఇలా అన్నింటా పూర్తి ఆధుకతను జోడించారు. దీంతో పాటు పూర్తి గ్రీనరీతో కూడిన లాన్ (వర్టికల్ గార్డెన్) సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భవన కారిడార్స్, ల్యాంజ్‌లను ఆధునాతన లైటింగ్ సెటప్‌తో అనుసంధానించారు. దీంతో పాటు అధునాతన లిఫ్ట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ ఆధునీకరణ పనుల్లో భాగంగా పరిపాలన భవనంపై ఏయూ చిహ్నంతో పాటు జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే వీటి ఏర్పాటు జరుగుతుండగా.. ఇవి పరిపాలన భవనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.
















# దేశ విశ్వవిద్యాలయాలకు ' ఏయూ రోల్ మోడల్ '

## ఐసీఎస్ఎస్ఆర్ డెరైక్టర్ వై.రమేష్

**ఆంధ్రావిశ్వవిద్యాలయం ప్రతిభా వంతులకు, మేధావులకు నిలయం ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ వై.రమేష్ తోపాటు ఎంతో మంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది ఘనత ఏయూ సొంతం. ఇక్కడ ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా, రాజకీయ ప్రముఖులగా, శాస్త్రవేత్తలుగా, వ్యాపార వేత్తలుగా, సామాజిక సేవకులుగా ఎందరో ఖ్యాతి సాదించారు. ఇలాంటి వారిలో కొందని ఏయూ లుక్స్ ద్వారా పరిచయం చేయడం జరుగుతుంది. 1995-97 బ్యాచ్ ఆంధ్రాయూనివర్శిటిలో లైబ్రరీ సైన్స్ చదివి ఉన్నతాధికారిగా ఎదిగిన రమేష్ తో ఇటీవల ఏయూ సందర్శన సందర్భంగా పలు విషయాలు ఏయూ లుక్స్‌తో పంచుకున్నారు.**

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఎర్నాకుళం రమేష్ ఇటీవల ఏయూ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. వివిధ విభాగాలను ఆ-హబ్, స్టార్టప్స్, న్యూహాస్టల్స్, వివిధ భవన సుమాదాయలను స్వయంగా పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. విద్యార్థులకు కావలసిన అవసరాలను వైస్‌ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి గుర్తించి వాటిని సమకూర్చారని ప్రశంసించారు. వరల్డ్ క్లాస్ ఇన్ ఇన్‌ఫా ్రస్టక్చర్ గా రూపుదిద్దారన్నారు. యూనివర్శిటి విద్యార్థులకు మంచి ఎన్విరాన్ మెంట్ ను అందించారన్నారు. దేశంలో ప్రతి యూనివర్శిటికి ఇలాంటి ఎన్విరాన్ మెంట్ అవసరంని తెలిపారు. మిగతా యూనివర్శిటిలకు ఆంధ్రాయూనివర్శిటి ఆదర్శంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు నైపుణ్యం అందించాలనే తపనతో వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి వర్సిటిని మోడల్ డవలప్‌మెంట్‌గా తీర్చిదిద్దారన్నారు.

స్థలం శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం, కాశీనగర్ మాగి మా పేరెట్స్ వ్యవసాయం కుటుంబం, నాకు నలుగురు బ్రదర్స్ ఒక సిస్టర్, మానాన్న లక్ష్మణరావు, అమ్మ గృహిణి, నాకు 2003 లో విశాఖలో వివాహం జరిగిగింది. మా సతీమణి పేరు పద్మావతి, గృహిణి, కుమారుడు చక్రవర్తి బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు,పాప చిన్మయి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. నేను చదివే సమయంలో మేము చాలా వరకు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వచ్చాం, నేను బరహంపూర్ యూనివర్శిటిలో బి.ఎ చదివాను, ప్రాథమిక, నుంచి పదవ తరగతి వరకు బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ చేసాను. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు ఏయూలో 1993-95 ఎం.ఎ ఎకనామిక్స్ చదివాను, 1995 -97 లైబ్రరరీ సైన్స్ కూడా ఏయూలోనే చదివాను, చదువు పూర్తియిన వెంటనే నాకు ఐఐటి కాన్పూర్ లో లైబ్రరీ అదికారిగా ఉద్యోగం లభించింది. నేను ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ సోషల్ సైన్స్ రీసెర్చ్ న్యూఢీల్లీ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాను.

### శాతావాహన హాస్టల్‌తో అనుబంధం

ఆంధ్రాయూనివర్శిటిలో శాతావాహన హాస్టల్ ఉండేవాడిని రూం కి ఇద్దరు ఉండేవారం, నేను యూనివర్శిటి కి వచ్చిన తర్వాత నేను ఉండే హాస్టల్ చూసేందుకు వెళ్లాను నాకు చాలా ఆశ్చర్యం వేసింది, అదునాతనమైన సాంకేతికతో ఉన్న నేను ఉండే గదిని చూసి చాలా సంతోషం కలిగింది. ఎందుకంటే మే ము ఉండే సమయంలో ఎలక్ట్రిక్ వైరింగ్ సరిగ్గా ఉండేదికాదు, వాస్ రూంలు కూడా అంతంత మాత్రమే ఉండేది ప్రస్తుం వాష్ రూం లు తో సయితం హాస్టల్ నూతన సదుపాయాలను వీసీ ప్రసాదరెడ్డి ఆయాయంలో తయారయ్యాయి. నాకు చాలా సంతోషం కల్గింది. విద్యార్థులకు ఏ అవసరమో గుర్తించి వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి ఆ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. వర్సిటి విజన్ బాగుంది. అలాగే ఆంధ్రాయూనివర్శిటిలో రహాదారులు చూస్తే చాలా ఆనందం వేసింది. ఏ విభాగానికి వెళ్లాలన్నా మంచి రహాదారుల సదుపాయాలను వీసీ ప్రసాదరెడ్డి కల్పించారు. అలాగే ఎక్కుడ చూసిన పచ్చని మొక్కలతో పర్యావరణ పరంగాపరంగా ఉంది. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి పరిశోధన ప్రాముఖ్యత నిచ్చి మంచి మౌళిక సదుపాయాలు కల్పించారు. ఇంకుబేషన్ సెంటర్లు, ఆ హబ్, సిబ్, ఎలిమెంట్ విజన్ వంటి సదుపాయాలు విద్యార్థులకు కల్పించారు.

### ప్రోత్సాహం అందించిన ఏయూ ఆచార్యులు

ఆంధ్రాయూనివర్శిటిలో నేను చేదివెటప్పుడు ఆచార్యులు నాకు చాలా సహాకారం అందించేవారు. వీరిలో ఆచార్య సోమనాధంగారు, ఆచార్య వరలక్ష్మి గారు ఆచార్య శశికళగారు ప్రోత్సాహం కల్పించారు. ఏ పాఠ్యాంశాలు చదవాలి, గ్రూప్ వన్ ప్రిపేర్ అయ్యే విధానం కూడా వివరించే వారు, విద్యార్థులు అందరకూ మా ఆచార్యులు అంటే మాకు ఎంతో గౌరవం.

### విద్యార్థులకు సూచనలు

విద్యార్థులు క్రమశిక్షణ కల్గిన విద్య అభ్యసించాలని, సిలబస్ పూర్తి అయిన వెంటనే వాటిని మరలా రిఫర్ చేయాలి, ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే వరకు ఉండకుండా తరచూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావాలి, అప్పుడే ఉన్నత స్థానాలను అదిరోహించగలుగుతారు. నేను ఐసిఎస్ఎస్ఆర్ సంస్థలో పనిచేస్తున్నాను. మా సంస్థ ద్వారా విద్యార్థులకు పిడిఎఫ్ గ్రాంట్స్, రీసెర్చ్ గ్రాంట్స్, డాక్టరల్ స్టూడెంట్ కు దేశ వ్యాప్తంగా మంజూరు చేయడం జరుగుతుంది. చాలా వరకు పోస్ట్ డాక్టరల్ స్కీంలు కూడా ఉన్నాయి. రీసెర్చ్ కమ్యూనికేషన్ పై అడ్వటైజ్ చేస్తారు ఆ సమయంలో పరిశోధకులు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులకు సహకారం చేయడమే తమ సంస్థ నిబద్దతగా డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు.













# ఈ వారం డాక్టరేట్లు

## న్యాయశాస్త్రంలో రవీంద్రకుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి శ్రీహరిదాసు రవీంద్రకుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ న్యాయ కళాశాల ద్వారా 'రోల్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇన్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ – ఏ క్రిటికల్ లీగల్ స్టడీ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా రవీంద్రకుమార్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.సీతామాణిక్యం పర్యవేక్షణలో రవీంద్రకుమార్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు న్యాయ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, ఉద్యోగులు రవీంద్రకుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఐ.టి.లో మణికుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి జోగి మణికుమార్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఏయూ ఇన్స్ట్రుమెంట్ టెక్నాలజీ విభాగం ద్వారా 'ఇంప్లీమెంటేషన్ ఆఫ్ నేచర్ ఇన్‌స్పైర్డ్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్స్ టు ఎంఆర్ఐ ఇమేజ్ ఎన్‌హాన్స్‌మెంట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా మణికుమార్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మణికుమార్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, ఆచార్యులు, పరిశోధకులు మణికుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణ శాస్త్రంలో నాగరాజుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి జి.నాగరాజుకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఏయూ ఇన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగం ద్వారా అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంలో గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఇండెక్స్, పొల్యూషన్ ఇండెక్స్ అంశాలపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా నాగరాజు వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఏజే సాల్మన్‌రాజు పర్యవేక్షణలో నాగరాజు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, ఇన్విరాన్‌మెంటల్ విభాగ ఆచార్యులు, పరిశోధకులు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

## ఏయూ జిమ్నాజియంలో దుర్గా పూజ



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్‌లో దుర్గాదేవి పూజ ఘనంగా నిర్వహించారు. ఏయూ జిమ్నాజియం, స్పోర్ట్స్ బోర్డు కార్యాలయంలోను, వ్యాయామశాలలోను దుర్గాదేవి పూజను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్యఎ. పల్లవి, ఉద్యోగులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది క్రీడలు ప్రారంభం అవుతున్న నేపద్యంలో విద్యార్థులు కు ఆరోగ్యంతో పాటు ప్రతిభావంతులుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రకాశరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్‌ను అభినందించిన వైఎల్పీ

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు. రిజిస్ట్రార్‌ను ఆయని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అంబేద్కర్ విజన్‌పై పుస్తకాన్ని రచించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ పుస్తకాన్ని ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌కి బహూకరించారు.



## హ్యూమన్ జెనిటిక్స్‌లో అతిథి ప్రసంగం



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో అతిథి ప్రసంగం నిర్వహించారు. భారతీదాసన్ యూనివర్సిటీ ఆచార్యుడు ఎం.శశిధర్ అనాటమీ బిహైండ్ డిస్కవరీ ఆఫ్ ఏ జీ అంశంపై ప్రసంగించారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయనను విభాగాధిపతి డాక్టర్ వి.లక్ష్మి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ జెనిటిక్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ విభాగాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీ రిపబ్లిక్‌డే పరేడ్ శిక్షణకు వలంటీర్లు ఎంపిక

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ప్రీ రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) నుంచి ఐదుగురు వలంటీర్లు ఎంపికయ్యారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఇటీవల అభినందించారు. ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన అశ్రీన మీర్జా మహమ్మద్, కె.రచన, కె.కేధశ్రీ, పి. హేమలత, ఎస్.కళ్యాణిలు ఎంపికైన వారిలో ఉన్నారు. వీరు నవంబర్ 1 నుంచి 10వ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలకు ఎంపిక కావడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్థసారధి వర్మ, ఏయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ రహితంగా ఏయూని తీర్చిదిద్దాలి

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ప్లాస్టిక్ రహితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలని ఏయూ విద్యవిభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు అన్నారు. ఇటీవల ఏయూ మెయిన్ గేట్ వద్ద ' సే నో టు ప్లాస్టిక్' నినాదంతో కూడిన పోస్టర్లను ప్రదర్శిస్తూ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విభాగ విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా – పర్యావరణహితంగా తీర్చి దిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. వర్సిటీ ఉన్నతాధికారులు ఇచ్చిన పిలుపును స్వీకరిస్తూ విశ్వవిద్యాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆచార్య షారోనురాజు వెల్లడించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పరిసరాలను శుభ్రంచేశారు. కార్యక్రమంలో విద్య విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏయూ పరిశోధకురాలికి
# నీతి ఆయోగ్ ఫెలోషిప్
## అభినందించిన వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఏస్పిరేషనల్ బ్లాక్ ఫెలోగా ఏయూ బయోకెమిస్ట్రీ విభాగం పరిశోధకురాలు బాతా హెప్సిబా వినీలా ఎంపికయ్యారు. ఆ మేరకు అధికారిక ఉత్తర్వులు ఇటీవల అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆ ఉత్తర్వుల ప్రతిని వీసీ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆమెను అభినందించారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు ఏయూ పరిశోధక విద్యార్థిని ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. నీతిఆయోగ్ అప్పగించిన బాధ్యతను ఛాలంజింగ్‌గా స్వీకరించి, సమర్థవంతగా పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరువ చేయాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై.రామవరం మండలానికి ఏస్పిరేషనల్ బ్లాక్స్ ఫెలోగా వినీల సేవలందించనున్నారు. ఇందుకు నెలకు రూ. 55 వేలు స్టైఫండ్‌ను అందుకోనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తనకు కేటాయించిన మండలం సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి, అమలు దిశగా కృషి చేస్తారు. నీతిఆయోగ్ ద్వారా దేశ వ్యాప్తంగా 500 ఏస్పిరేషనల్ బ్లాక్‌లుగా ఎంపిక చేశారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 15 బ్లాక్‌లు ఎంపికయ్యాయి. ఏబిఎఫ్‌లు స్థానికంగా తమకు కేటాయించిన ప్రాంతంలో స్థానిక ప్రజలకు వర్క్‌షాప్‌లు, అవగాహన సదస్సులు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పిస్తారు. వై.రామవరం మండలంలో విభిన్న గ్రామాలలో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలను చూపే దిశగా వినీలా పనిచేయ నున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా అందిస్తుంది.

# సివిల్స్ సాధించడమే నా లక్ష్యం



## ఇదీ ప్రాజెక్టు లక్ష్యం..

జనవరి 2018లో గౌరవనియు లైన ప్రధాన మంత్రి నరేంద్రమేదీ ప్రారంభించిన, ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమం (ADP) దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందని 112 జిల్లాలను త్వరగా, సమర్థవంతంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమం యొక్క విస్తృత ఆకృతులు కన్వర్జెన్స్ (కేంద్ర రాష్ట్ర పథకాలు), సహకారం (కేంద్ర, రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులు జిల్లా కలెక్టర్లు), నెలవారీ డెల్టా ర్యాంకింగ్ ద్వారా జిల్లాల మధ్య పోటీలు అన్నీ ప్రజా ఉద్యమంతో నడిచేవి.


రాష్ట్రాలు ప్రధాన చోదకులుగా ఉన్నందున, ఈ కార్యక్రమం ప్రతి జిల్లా యొక్క బలంపై దృష్టి సారిస్తుంది, తక్షణ అభివృద్ధి కోసం కార్యక్రమాలు గుర్తించడం , నెలవారీ ప్రాతిపదికన జిల్లాలకు ర్యాంక్ ఇవ్వడం ద్వారా పురోగతిని కొలవడం, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం జలవనరులు, ఆర్థిక చేరిక నైపుణ్యాభివృద్ధి , మౌలిక సదుపాయాలు - 5 విస్తృత సామాజిక-ఆర్థిక థీమ్‌ల క్రింద 49 కీలక పనితీరు సూచికలు అంతటా అభివృద్ధి చెందుతున్న పురోగతిపై ర్యాంకింగ్ ఆధారపడి ఉంటుంది.

అభిలాషాత్మక జిల్లాల డెల్టా-ర్యాంకింగ్ అన్ని జిల్లాల పనితీరు ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ డ్యాష్‌బోర్డ్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం తన పౌరుల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి, అందరికీ సమ్మిళిత వృద్ధిని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది - "సబ్కా సాథ్ సబ్కా వికాస్ ఔర్ సబ్కా విశ్వాస్". వారి సామర్థ్యాన్ని ఉపయోగించుకునేలా చేయడానికి, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా పాల్గొనే వ్యక్తుల సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై ఈ కార్యక్రమం నిశితంగా దృష్టి సారిస్తుంది. జిల్లాలు తమ రాష్ట్రంలోని ఉత్తమ జిల్లాను ముందుగా చేరుకోవడానికి ప్రోత్సహించబడ్డాయి. పోటీ సహకార సమాఖ్య స్ఫూర్తితో ఇతరులతో పోటీపడడం , వారి నుండి నేర్చుకోవడం ద్వారా దేశంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎదగాలని ఆకాంక్షించారు. నీతి ఆయోగ్ జిల్లా స్థాయిలో పురోగతిని వేగవంతం చేయడానికి సంబంధిత లైన్ మంత్రిత్వ శాఖలు , వివిధ అభివృద్ధి భాగస్వాములతో సన్నిహితంగా పని చేస్తుంది. సామాజిక ఆర్థిక ఇతివృత్తాల అంతటా అభివృద్ధిని నడిపించే ఉత్తమ పద్ధతులను అభివృద్ధి చేయడానికి , ప్రతిబింబించేలా జిల్లాలను ప్రోత్సహిస్తుంది. ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమం తప్పనిసరిగా ఉంటుంది. దేశం యొక్క పురోగతికి దారితీసే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను స్థానికీకరించడం ప్రాజెక్టు లక్ష్యం.

## బయోకెమిస్ట్రీ పరిశోధకురాలిగా..

ఆంధ్రా యూనివర్శిటీలో బయోకెమిస్ట్రీని అభ్యసించి, ప్రస్తుతం బయోకెమిస్ట్రీ విభాగంలో పరిశోధన చేస్తున్న బాతా బెప్సిబా వినీలా భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలోగా ఎంపికయ్యారు. ఈ పరిశోధనను వై.అల్లూరి సీతారామరాజు జిల్లా వారు నిర్వహిస్తున్నారు. రామవరం జోన్‌కు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ఫెలో అయిన ఆమె సమగ్ర గ్రావిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఆమె గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై పనిచేయాల్సివుంటుంది. ఇందుకు నెలవారీ రుసుము రూ.55 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. ప్రధానమంత్రి రాష్ట్రపతి, సిఎం, గవర్నర్ నీతి ఆయోగ్ నిర్వాహక సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం ఐదు వందల బ్లాకులకు గ్రామాభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యం, వ్యవసాయ ఆధారిత అభివృద్ధి, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పౌష్టికాహారం వంటి కార్యక్రమాలను చేపట్టి పొదుపు సంఘాలతో బాండ్లను అందించి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తారు. ముఖ్యంగా సామాజిక, ఆర్థిక అభివృదికి బాటులు వేస్తారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందుబాటులోకి తెస్తారు.

## కుటుంబ నేపథ్యంలో..



బాతా హెప్సిబా వినీలా పార్వతీపురంలోని విశ్వవిజ్ఞాన విద్యాలయంలో చదివారు. ఇంటర్మీడియట్ చైతన్య కళాశాల, డిగ్రీ విశాఖపట్నం బి.వి.కె. కళాశాల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగంలోను పూర్తి చేశారు. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తూ నీతి ఆయోగ్ ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. వనిల్లా పెరెట్స్ తండ్రి విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తల్లి గృహిణి బాతా హెప్సిబా వినీలా ఇద్దరు సోదరులు ఉన్నారు. బి. నందీప్ కుమార్ ఫార్మా డి ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాలో పూర్తిచేసి "ప్రస్తుతం ఎస్‌బిఐలో ఫార్మసిస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. మరొక సోదరుడు ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎంటెక్ మాస్టర్ ఇన్ మెషిన్ ఇంజనీరింగ్ చదివాడు. ప్రస్తుతం ఐసిఐసిఐ డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అయితే వెనీలా ప్రస్తుతం పీహెచ్‌డీ విద్యార్థిగా పరిశోధనా రంగంలో రాణిస్తున్నప్పటికీ సివిల్స్ సాధించడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ దిశగా ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు అందరికీ ఆంధ్రవిశ్వవిద్యాలయంతో తీరని అనుబంధం ఉందన్నారు. అన్నదమ్ములు ఇద్దరూ ఏయూలో ఉన్నత విద్యను అభ్యసించినట్లు వెల్లడించిన ఆమె తన ప్రతి ఉన్నతిలోను ఆంధ్రవిశ్వవిద్యాలయం పాత్ర ఉందన్నారు. తనుకు అన్నివిధాల సహకారం అందిస్తున్న వర్సిటీ ఉన్నతాధికారులకు, బయోటెక్నాలజీ విభాగ ఆచార్యులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422